**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**
**తేదీ : 21.10.2017.**

**శ్రీయుత నారా చంద్రబాబునాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం : టిటిడి దేవస్థానంలో ఏళ్ళతరబడి పని చేస్తున్న క్షురకులను తొలగించే నిర్ణయం ఉపసంహరించాలని కోరుతూ...**

తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏళ్ల తరబడి కళ్యాణ కట్ట క్షురకులు పనిచేస్తున్నారు. వీరిలో 400 మందిని దశలవారీగా తొలగించాలని టిటిడి యాజమాన్యం చేసిన నిర్ణయం కళ్యాణకట్ట క్షురకుల్లో తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నది. ఇది వారి కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీసే విధంగా ఉన్నది.

గతంలో ఈ క్షురకులను శ్రీవారిసేవ పేరుతో వేతనం ఇవ్వకుండా ఏళ్లతరబడి వెట్టి చాకిరీ చేయించుకున్నారు. కనీస విచారణ, ఎటువంటి నోటీసు ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారనే పేరుతో క్షురకులను తొలగించాలని టిటిడి యాజమాన్యం నిర్ణయించటం అప్రజాస్వామికం.

టిటిడిలోని విజిలెన్స్ అధికారులు, ఉన్నతాధికారులు వీరి నుంచి (క్షురకులు) ప్రతిరోజూ బలవంతంగా కమీషన్‌లు వసూలు చేస్తున్నారని ప్రచారం ఉంది. సి.సి.కెమెరాల సిబ్బందికి, విజిలెన్స్, కళ్యాణకట్ట ఉన్నతాధికారులు లంచాలకోసం క్షురకులను వేధింపులకు గురి చేస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్న పెద్దలను వదిలిపెట్టి క్షురకులపై వేటు వేయడం సమంజసం కాదు.

టిటిడిలో పైస్థాయినుండి జరుగుతున్న అవినీతికి అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం దానిపై దృష్టి సారించాలి. పేద కుటుంబాల జీవనానికి సరిపడా వేతనం, చట్టబద్ధ సౌకర్యాలు కల్పించి ఉన్నతాధికారుల వేధింపులనుండి కాపాడాలి. ఏళ్ళ తరబడి సేవలు చేస్తున్న కళ్యాణకట్ట క్షురకుల పట్ల టిటిడి యాజమాన్యం సానుభూతితో వ్యవహరించకుండా మనుషులను తగ్గించాలనే దురుద్దేశ్యంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నది. ఇది సమంజసం కాదు.

ఇప్పటికే మొదటి దశలో తొలగించిన 240 మంది క్షురకులు న్యాయం కోసం టిటిడి పరిపాలనా భవనం ఎదుట గత వారం రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నారు. వీరిలో అత్యధికులు పేద మహిళలే.

పేద క్షురకుల జీవనోపాధిని దెబ్బతీస్తున్న టిటిడి యాజమాన్య నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా తమరు జోక్యం చేసుకుని వారి ఉపాధిని కాపాడాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి